# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 109 | పేజీలు : 08 | శనివారం | 25-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.


## ప్రజల ఆకాంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయి

2



- బీఆర్ఎస్ పార్టీపై మరోసారి విమర్శలు గుప్పించిన కవిత
- బీఆర్ఎస్ పార్టీ పేరుతో పాటు ఆత్మను కూడా మార్చుకుందని విమర్శ
- మూల సిద్ధాంతం నుంచి తప్పుకుంటే పార్టీ మనుగడ సాగించలేదన్న కవిత
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయన్న కవిత

## నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య..

స్పందించిన బండి సంజయ్

- శంకర్ గౌడ్‌ది ప్రభుత్వ హత్య అన్న బండి సంజయ్
- ప్రభుత్వం కాలయాపన కోసంకమిటీలు వేసి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శ
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నారని వెల్లడి

2



## హైకోర్టులో భారీ ఊరట

- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట
- 2011 మిలియన్ మార్చ్ కేసులను కొట్టివేసిన హైకోర్టు
- ట్యాంక్‌బండ్‌పై నాడు నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్తత
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై కేసు నమోదు

2



## చర్చలతోనే పరిష్కారం..

# ప్రాణాలు తీసుకోవద్దు

### ఆర్టీసీ నేతలతో భట్టి విక్రమార్క

- మంత్రుల బృందంతో జేఏసీ నేతల భేటీ
- డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మల్లు భట్టి
- ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సచివాలయంలో మంత్రుల బృందంతో కలిసి జేఏసీ నేతలతో భేటీ అయిన ఆయన, సమస్యలు

# 10 లక్షల సాయం,ఉద్యోగం



- ఆర్టీసీ జేఏసీతో సుదీర్ఘంగా కొనసాగిన చర్చలు
- పీఆర్సీపై ఇంకా రాని స్పష్టత
- మంత్రులతో ఆర్టీసీ ఉద్యోగ సంఘాల సమావేశం
- శుక్రవారం మధ్యాహ్నం నుంచి కొనసాగిన చర్చలు
- పీఆర్సీపై క్లారిటీ కోరుతున్న జేఏసీ నేతలు
- శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రుల ప్రకటన

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పరిష్కారంలో భాగంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం సమావేశం నిర్వహించారు. దశలవారీగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమ్మతించినట్లుగా తెలిసింది. అన్ని సమస్యలపై స్పష్టత ఇవ్వాలని జేఏసీ నేతలు పట్టుబట్టినట్లు సమాచారం.సమావేశంలో జేఏసీ నేతలు మొత్తం 32 డిమాండ్లను మంత్రుల ముందు ఉంచారు. 29 డిమాండ్లపై మంత్రుల బృందం సానుకూలంగా స్పందించింది. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు, పీఆర్సీపై చర్చలు కొనసాగాయి. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్లు పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక సీఎస్ వికాస్రాజ్లు హాజరయ్యారు. డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై మంత్రులు ఆర్టీసీ జేఏసీ నేతలు సంతాపం ప్రకటించారు. అనంతరం జేఏసీ నేతల డిమాండ్లపై చర్చించారు..



## నర్సంపేటలో ఉద్రిక్తతలకు బండి సంజయ్ కారణం

: అద్దంకి దయాకర్

2

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి అత్యంత బాధాకరమని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. శంకర్ మృతిని కేంద్ర మంత్రి బండి సంజయ్

## న్యాయవాదికి బ్రీత్ టెస్టు వివాదం..

2

పోలీసుల తీరుపై హైకోర్టు ఫైర్

## తెలంగాణలో ఐపీఎస్ అధికారుల బదిలీలు

: కీలక నియామకాలు

2




## దాక్కోవడానికి చోటు దొరకదు

- మే 4 ఫలితాల తర్వాత టీఎంసీ గూండాలకు దాక్కోవడానికి చోటు దొరకదు: ప్రధాని మోదీ
- బెంగాల్ తొలి దశ పోలింగ్‌లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొన్నారన్న మోదీ
- బీజేపీ ప్రభుత్వం వచ్చాక టీఎంసీ దౌర్జన్యానికి సంబంధించిన ఫైల్స్ బయటకు తీస్తామన్న మోదీ
- తృణమూల్ కాంగ్రెస్ మహిళా వ్యతిరేకి అని ఆరోపణ

2



# మమత దిగిపోయే సమయం వచ్చింది

### బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తుంది: అమిత్ షా

- మొదటి దశలో 110 స్థానాలను గెలుస్తామన్న అమిత్ షా
- బెంగాల్ ప్రజలు తమ భవిష్యత్తును తొలి దశలోనే నిర్ణయించుకున్నారని వెల్లడి
- బీజేపీ నుంచి బెంగాలీయే ముఖ్యమంత్రి అవుతారని స్పష్టీకరణ

2



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని కేంద్రమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మొదటి దశలో

## ఆత్మహత్య కాదు..

# హత్యే

2



- శంకర్ గౌడ్ ఆత్మహత్య కాదు..రేవంత్ సర్కార్ చేసిన హత్య: కేటీఆర్
- శుక్రవారం ఉదయం మృతి చెందిన శంకర్ గౌడ్
- పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు అనుమతించకపోవడం దుర్మార్గమన్న కేటీఆర్
- అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

# పారేసుకుంటే పైకి

- క్రికెట్‌లో ఉన్నట్లు రోడ్డుపై 'డీఆర్ఎస్' సిస్టం ఉండదు: సజ్జనార్ ట్వీట్
- మీ వికెట్ మీరు పారేసుకుంటే శాశ్వతంగా పైకి పోతారన్న సజ్జనార్
- యమధర్మరాజు వద్ద డెత్ రివ్యూ సిస్టం ఉండదని వ్యాఖ్య
- క్రికెట్ అభిమానం ఉండొచ్చు.. వెర్రి పిచ్చి మాత్రం ఉండవద్దని సూచన

2



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

రోడ్డు మీద నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ మీ వికెట్ పారేసుకుంటే మీరు పర్మినెంట్‌గా పైకి వెళతారని, క్రికెట్‌లో ఉన్నట్లు డీఆర్ఎస్ సిస్టం ఉండదని

# ప్రజల ఆకాంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం పాతిక సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ పుట్టిందని, కానీ గత కొన్నేళ్లుగా ఆ పార్టీ తన పేరుతో పాటు పనితీరును, పార్టీ ఆత్మను కూడా మార్చుకుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రేపు కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న నేపథ్యంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడారు. పేరు మార్పు మొదలు ప్రతి విషయంలో టీఆర్ఎస్ మారిందని, దీనితో ఆ పార్టీకి ప్రజలతో ఉన్న పేగుబంధం తెగిపోయిందని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా తన ప్రాథమిక ఉద్దేశం, మూల సిద్ధాంతం నుంచి పక్కకు తప్పుకుంటే ఆ పార్టీ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని అన్నారు. బీఆర్ఎస్ తన ప్రాథమిక ఉద్దేశం నుంచి పక్కకు తప్పుకోవడం వల్ల ఆ పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం మారినా తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నారు. వీటిని సాధించడమే తాను ప్రారంభించబోయే పార్టీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల కోసం పని చేసే స్వచ్ఛమైన ప్రాంతీయ పార్టీ అవసరం ఇప్పుడు తెలంగాణకు ఉందని అన్నారు.

# ఆత్మహత్య కాదు..హత్య

మొదటి పేజీ తరువాయి

నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన 'హత్య' అని ఆయన అన్నారు. శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా కార్మిక నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్యాయత్నం చేయడం తెలంగాణ చరిత్రలో ఒక 'చీకటి రోజు' అని, అయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, ప్రభుత్వ మెడలు వంచి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు.

### చర్చలతోనే పరిష్కారం..

# ప్రాణాలు తీసుకోవద్దు

మొదటి పేజీ తరువాయి

ఎంత క్లిష్టమైనా చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని, ప్రాణాలు తీసుకోవడం సరైన నిర్ణయం కాదని హితవు పలికారు. ఇది మనందరి 'ప్రజా ప్రభుత్వం' అని, ఎవరినీ శత్రువులుగా చూసే స్వభావం తమకు లేదని స్పష్టం చేశారు. గత పదేళ్లలో ఆర్టీసీ చిన్నాభిన్నమైందని, అప్పట్లో కార్మికుల పట్ల పాలకులు కఠినంగా వ్యవహరించారని అన్నారు. తాము అలా చేయబోమని భరోసా ఇచ్చారు. వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారం, ఇతర ప్రభుత్వ పనుల వల్ల తాము బిజీగా ఉన్న సమయంలో అకస్మాత్తుగా సమ్మె నిర్ణయం తీసుకోవడం వల్లే శంకర్ గౌడ్ ను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీని బలోపేతం చేసి, కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# పారేసుకుంటే పైకి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ సీపీ సజ్జనార్ చమత్కరించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. "మీరు చూసే ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్)లో డీఆర్ఎస్ (డెసిషన్ రివ్యూ సిస్టమ్) ఉంటుంది కానీ యమధర్మరాజు వద్ద మాత్రం డీఆర్ఎస్ (డెత్ రివ్యూ సిస్టం) ఉండదు" అని పేర్కొన్నారు. క్రికెట్ మైదానంలో వికెట్ పడితే ప్లేయర్ పెవిలియన్‌కి వెళ్తాడని, కానీ రోడ్డు మీద నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ మీ వికెట్ పారేసుకుంటే మాత్రం శాశ్వతంగా పైకి వెళతారని హెచ్చరించారు. క్రికెట్‌లో అంపైర్ నిర్ణయంపై రివ్యూ అడిగే అవకాశం ఉంటుందని, కానీ రోడ్డు మీద ఇష్టారీతిన డ్రైవింగ్ చేస్తే డీఆర్ఎస్ అవకాశం ఉండదని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్‌లో స్కోర్ బోర్డు చూస్తూ మీ జీవితాన్ని 'జీరో'కి క్లీన్ బౌల్డ్ చేసుకోవద్దని సూచించారు. మీకు మ్యాచ్ ముఖ్యం కావొచ్చు కానీ మీ కోసం ఇంట్లో ఎదురుచూసే మీ కుటుంబానికి మీరు మాత్రమే ముఖ్యమని గుర్తుంచుకోవాలని అన్నారు. క్రికెట్‌పై అభిమానం ఉండటంలో తప్పులేదని, కానీ ప్రాణాలు తీసే వెర్రి పిచ్చి మాత్రం ఉండవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఒక వీడియోను షేర్ చేశారు.

# 10 లక్షల సాయం,ఉద్యోగం

మొదటి పేజీ తరువాయి

**శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10లక్షల సాయం, ఉద్యోగం**

సమ్మె నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడిన డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.10 లక్షల ఆర్థిక సాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రకటించారు. శంకర్ గౌడ్ అంత్యక్రియలు పూర్తయ్యేవిధంగా ఆర్టీసీ జేఏసీ నేతలు చొరవ తీసుకోవాలని పొన్నం ప్రభాకర్ కోరారు. ఆపత్కాలంలో రాజకీయాలు చేయవద్దని విపక్షాలకు ఆయన సూచించారు. అంతకుముందు ఆర్టీసీ జేఏసీ నేతలు సీనియర్ ఐఏఎస్ అధికారుల కమిటీతో భేటీ అయ్యి తమ డిమాండ్లను తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘాలతో సీనియర్ ఐఏఎస్ కమిటీ సుదీర్ఘంగా సమావేశమైంది. మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తరువాత మరోసారి భేటీ అయ్యారు. ఆ తరువాతే వారు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రుల బృందాన్ని కలిశారు.

# హైకోర్టులో భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2011లో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌కు సంబంధించి నమోదైన కేసులను హైకోర్టు కొట్టివేసింది. నాడు ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన మిలియన్ మార్చ్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో వీరికి ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయస్థానం వారిపై నమోదైన కేసులను కొట్టివేసింది.

### దాక్కోవడానికి

# చోటు దొరకదు

మొదటి పేజీ తరువాయి

మే 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ గూండాలకు దాక్కోవడానికి బెంగాల్‌లో ఎక్కడా చోటు దొరకదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రెండో దశ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్ తొలి దశ పోలింగ్‌లో పెద్ద ఎత్తున ఓటర్లు పాల్గొన్నారని, ఇది ప్రజాస్వామ్య విజయంగా ఆయన అభివర్ణించారు. ఈ ఓటింగ్ శాతాన్ని చూసి టీఎంసీకి భయం పట్టుకుందని అన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్ర ప్రజలకు జరిగిన ప్రతి అన్యాయానికి, దౌర్జన్యానికి సంబంధించిన ఫైల్స్‌ను బయటకు తీస్తామని హెచ్చరించారు. ఈ రాష్ట్రం విప్లవాల గడ్డ అని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత టీఎంసీ గూండాలను ఎవరూ కాపాడలేరని అన్నారు. మమతా బెనర్జీ సాగిస్తున్న అటవిక పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. మొదటి దశలో పోలింగ్ రికార్డు స్థాయిలో నమోదు కావడం పట్ల మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ మహిళా వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. బెంగాల్‌లో మహిళలకు గౌరవం, భద్రత, సాధికారత కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు.

# నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య..

మొదటి పేజీ తరువాయి

నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. శంకర్ గౌడ్ ఆత్మహత్య ప్రభుత్వ హత్యే అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వం కాలయాపన కోసం కమిటీలు వేసి మభ్యపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని ఆర్టీసీ కార్మికులు కోరుతున్నారని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్‌లలో న్యాయం ఉందని బండి సంజయ్ అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లకు బీజేపీ మద్దతు పలుకుతుందని అన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యకు పాల్పడి తమ కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, రెండు పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లిస్తామని కాంగ్రెస్ తన 'అభయహస్తం' హామీల జాబితాలో పేర్కొందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సౌకర్యాలు కల్పిస్తామని కూడా హామీ ఇచ్చారని తెలిపారు. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతిస్తామని కూడా చెప్పిందని గుర్తు చేశారు.

# న్యాయవాదికి బ్రీత్ టెస్టు వివాదం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ : ప్రముఖ గాయని మంగ్లీ కేసులో న్యాయవాది సుబ్బారావుకు బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. న్యాయవాది సుబ్బారావు వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయక పోవడంపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పంజాగుట్ట సీఐ రామకృష్ణను కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని నిలదీసింది. పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ కెమెరాల ఫుటేజీని భద్రపరిచారా? అని ప్రశ్నించింది. సీసీటీవీ కెమెరాల ఫుటేజీని కోర్టుకు ఎందుకు అందజేయలేదని ప్రభుత్వ తరఫు న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సీసీటీవీ కెమెరాల ఫుటేజీ సమర్పించడానికి కొంత సమయం ఇవ్వాలని ప్రభుత్వ తరఫు న్యాయవాది హైకోర్టును కోరారు. న్యాయవాదికి బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ చేసిన పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌పై శాఖపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని ఫైర్ అయింది. పోలీసులు, అడ్వకేట్లు కలిసి పనిచేయాలని న్యాయస్థానం సూచించింది. స్వేచ్ఛకు భంగం కలిగించేలా పోలీసులు చేయడం సరైంది కాదని హైకోర్టు అభిప్రాయపడింది. గాయని మంగ్లీతో ప్రాణహాని ఉందంటూ తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు న్యాయస్థానానికి సుబ్బారావు తరఫు న్యాయవాది తెలిపారు. న్యాయవాది సుబ్బారావు సెక్యూరిటీ విషయంపై వేసవి సెలవుల తర్వాత విచారణ చేస్తామని న్యాయస్థానం పేర్కొంది.

### మమత దిగిపోయే

# సమయం వచ్చింది

మొదటి పేజీ తరువాయి

152 స్థానాలకు పోలింగ్ జరిగిందని, ఇందులో 110కి పైగా స్థానాలను తాము గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కోల్‌కతాలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మొదటి దశలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైందని, ఇది మోదీ నాయకత్వంలోని అభివృద్ధికి వేసిన ఓటు అన్నారు. అధిక ఓటింగ్ శాతం నమోదు కావడం చూస్తుంటే బెంగాల్ ప్రజలు భయాన్ని వీడి విశ్వాసం వైపు మొగ్గు చూపుతున్నట్లు అర్థమవుతోందని అన్నారు. తమకు అందిన సమాచారం ప్రకారం, బెంగాల్ ప్రజలు తమ భవిష్యత్తును తొలి దశలోనే నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని అభివృద్ధి వైపు వారు మొగ్గు చూపారని అన్నారు. దీదీ (మమతా బెనర్జీ) దిగిపోయే సమయం వచ్చిందని, బీజేపీ అధికారం చేపట్టబోతోందని అన్నారు. బెంగాల్‌లో చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరిస్తామని అమిత్ షా అన్నారు. చొరబాటురహిత బెంగాల్‌గా మార్చడమే అతిపెద్ద మార్పు అన్నారు. అవినీతి, బుజ్జగింపులు, దోపిడీ నుంచి స్వేచ్ఛ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే పాలన బయటి నుంచి ఉంటుందని మమతా బెనర్జీ చేసిన విమర్శలపై అమిత్ షా స్పందించారు. బెంగాల్‌లోనే పుట్టి, బెంగాలీలో చదువుకుని, ఆ భాషను మాట్లాడగలిగేవారే బెంగాల్ తర్వాత ముఖ్యమంత్రిగా అవుతారని అన్నారు. కానీ ఆ అవకాశం మమతా బెనర్జీ మేనల్లుడికి రాదని, బీజేపీ కార్యకర్తకు వస్తుందని అన్నారు.

### నర్సంపేటలో ఉద్రిక్తతలకు

# బండి సంజయ్ కారణం

### : అద్దంకి దయాకర్

మొదటి పేజీ తరువాయి

రాజకీయం చేస్తున్న తీరు హేయనీయం, సిగ్గుచేటు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ వైపు బీఆర్ఎస్ నాయకులు కార్మికులను రెచ్చగొడుతుంటే.. మరోవైపు బీజేపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. నర్సంపేటలో ఉద్రిక్తతలకు కారణం బండి సంజయ్ అని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ శవ రాజకీయాలు చేస్తున్నారని దయాకర్ మండిపడ్డారు. కేంద్ర మంత్రి అన్న విషయాన్ని మర్చిపోయి బండి సంజయ్ కార్మికులను రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలా స్పందించిందో అందరికీ తెలుసన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా శంకర్ గౌడ్ కుటుంబాన్ని కలిసి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. శంకర్ గౌడ్ కుటుంబం పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉందన్నారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతోందని, చనిపోయిన ఆర్టీసీ కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటామని సర్కార్ ప్రకటించిందన్నారు. సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే... బీజేపీ చిల్లర రాజకీయాలు చేస్తోందని ప్రభుత్వ విప్ మండిపడ్డారు. సీఎం, మంత్రివర్గం అంతా.. ఆర్టీసీ కార్మికులు తొందరపడవద్దని విజ్ఞప్తి చేశారన్నారు. సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తుంటే.. బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు మాత్రం ఓట్లు వెతుక్కుంటున్నారని విమర్శించారు. దయచేసి ఆర్టీసీ కార్మికులు ఇలాంటి క్షుద్ర రాజకీయ పార్టీలను, నాయకులను నమ్మొద్దని.. కచ్చితంగా కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

### తెలంగాణలో ఐపీఎస్

# అధికారుల బదిలీలు

మొదటి పేజీ తరువాయి




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగంలో భారీ స్థాయిలో ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. పాలనను మరింత వేగవంతం చేయడంతో పాటు, కొత్తగా ఏర్పడుతున్న విభాగాలకు అనుభవజ్ఞులైన అధికారులను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ అధికారులకు కీలక బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో అత్యంత ప్రాధాన్యం కలిగిన హోం శాఖ, కొత్తగా అభివృద్ధి చెందుతున్న 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ నియామకాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వం చేపట్టిన ఈ బదిలీలు పోలీస్ యంత్రాంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నాయి. ముఖ్యంగా హోం శాఖ, విజిలెన్స్ విభాగాల్లో సీనియర్ల నియామకం ద్వారా పాలనలో మరింత పారదర్శకత వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

**హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా శిఖా గోయల్..**
ప్రధాన మార్పుల్లో భాగంగా శిఖా గోయల్‌ను హోం శాఖ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఇది అత్యంత కీలక పరిపాలనా బాధ్యతగా పరిగణించింది.

**విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్..**
దేవేంద్ర సింగ్ చౌహాన్‌ను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా నియమించింది. అవినీతి నిరోధక చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల పర్యవేక్షణ ఆయన బాధ్యతల్లోకి వస్తాయి.

**మల్టీజోన్, ఇంటెలిజెన్స్ విభాగాలు..**
షానవాజ్ ఖాసింను మల్టీజోన్-2 ఐజీపీగా బదిలీ చేసింది. అదే విధంగా కార్తికేయకు ఎస్ఐబీ (ఇంటెలిజెన్స్) అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇది రాష్ట్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థలో కీలక మార్పుగా భావిస్తోంది.

**డ్రగ్స్ కంట్రోల్ విభాగం..**
అవినాశ్ మొహంతిని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డీజీగా నియమించింది. మాదకద్రవ్యాల నియంత్రణ, డ్రగ్స్ రాకెట్‌లపై చర్యలు ఆయన ప్రధాన బాధ్యతగా ఉంటాయి.

**పోలీస్ కమిషనర్ నియామకాలు..**
ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా తరుణ్ జోషిను నియమించింది. అదే విధంగా బి. సుమతిను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా నియమించింది.

**ఫ్యూచర్ సిటీ కమిషనర్ మార్పు..**
రిటైర్‌మెంట్ నేపథ్యంలో సుధీర్ బాబు స్థానంలో తరుణ్ జోషికి ఫ్యూచర్ సిటీ సీపీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ బదిలీలు తెలంగాణ పోలీసు వ్యవస్థలో పెద్ద స్థాయి పునర్వ్యవస్థీకరణగా కనిపిస్తున్నాయి. కీలక విభాగాల్లో కొత్త అధికారులను నియమించడం ద్వారా పరిపాలనను మరింత సమర్థవంతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో జరిగిన ఈ సీనియర్ ఐపీఎస్ బదిలీలు పోలీసు శాఖలో కొత్త సమీకరణాలను తీసుకువచ్చాయి. కీలక విభాగాల్లో కొత్త నేతృత్వం రావడంతో రాబోయే రోజుల్లో పాలన, భద్రతా వ్యవస్థలో మరింత వేగం వచ్చే అవకాశం ఉంది.

# పోషణ పక్షం" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నాడు "పోషణ పక్షం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం అందజేసిన నూతన మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా "పోషణ పక్షం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును మరింత మెరుగుపరచడానికి, ఎప్పటికప్పుడు సమాచారాన్ని డిజిటలైజ్ చేయడానికి ప్రభుత్వం టీచర్లకు స్మార్ట్ ఫోన్లను అందజేసిందని ఆయన పేర్కొన్నారు. అంగన్‌వాడీ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయాలి. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. సాంకేతికతను అందిపుచ్చుకుని రికార్డుల నిర్వహణను సులభతరం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, బాణాపురం రాజు, రుక్మిణి గోపాల్ రెడ్డి, షారుఖాన్, మహేష్ చౌహన్, సుబుర్, మైతాబ్, వివేకనంద, లక్ష్మణ్, కౌన్సిలర్లు, మరియు తాహెర్ అలీ, పందరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, మరియు ఐసిడిఎస్ (ఐసీడీస్) అధికారులు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు మరియు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# కొలిక్కి రాని పంచాయతీ కార్యదర్శి బదిలీ

**అధికారుల నిర్లక్ష్యం దేనికి సంకేతం**
**కేవలం ఒకే వార్డు మెంబర్ తో గ్రామ సభ ఏర్పాటు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, షాద్నగర్ :** కొత్తూరు మండలం కోడిచెర్ల తండ గ్రామపంచాయతీ కార్యదర్శి బదిలీ రోజుకో మలుపు తిరుగుతుంది. ఐదు మంది వార్డు సభ్యులు రాజీనామా చేస్తామని ప్రకటించిన కూడా ఉన్నత అధికారులు పట్టి పట్టనట్టు ఉన్నారని ఉప సర్పంచ్ స్వప్న రాందాస్ నాయక్ అన్నారు. వారి ఆధ్వర్యంలో వార్డ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి గుడాల మౌనిక పై పలుసార్లు ఎంపీఓ, ఎంపీడీఓ, డి ల్ పి ఓ, డీపీవో, కలెక్టరేట్ పిర్యాదులు చేసారు. గ్రామ పంచాయతీలో దాదాపు 7 సంవత్సరాల నుండి కొడిచెర్ల తండాకు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తూ...స్థానిక గ్రామపంచాయతీ రాజకీయాలలో కూడా వేలు పెడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని ఓటు వేయొద్దని, మరియు చదువుసంధ్య లేనివాడికి ఓటు వేయొద్దని దుష్ప్రచారాలు చేస్తూ డిప్యూటీ సర్పంచ్ స్టాంప్, డిజిటల్ కీస్ మరియు నోట్ ఫైల్ పై గ్రామపంచాయతీ చెక్కులపై సంతకాలు తానే చేస్తూ, తీర్మానాలు లేకుండా గ్రామపంచాయతీ నిధులు మళ్లిస్తున్నారని, డిప్యూటీ సర్పంచ్ వర్గం, సర్పంచ్ వర్గాల మధ్యలో విభేదాలు సృష్టస్తూ చాడీలు చెప్తు సర్పంచ్ వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని, అదేవిదంగా సాధారణ బాడీ మిట్టింగ్ లో తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందినప్పటికిని ఇప్పటికి తీర్మానాలు ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి తన దగ్గర పెట్టుకొని రెండు వర్గాల మధ్య పంచాయతి సృష్టిస్తున్నారని, తన దగరే పెట్టుకొని సర్పంచ్ సిగ్నిచర్ చేయలేదు. అని చెప్తూ సర్పంచ్ వర్గానికి సంబందించిన పనులకు మాత్రం ఎప్పటికి అప్పుడు తీర్మానాలు ఇస్తూ అన్నారు. ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి ఒక వర్గానికి అనుకూలంగా ఉంటున్నారని, ఇప్పటికి బదిలీ చేయాలనీ పంచాయతీ కార్యదర్శిని పై అధికారులను పిర్యాదులు చేసినప్పటికి ఏమాత్రం బదిలీ చేయడం లేదు. ఒకవేళ ఇప్పటికి బదిలీ కాకుంటే మాత్రం, 5గురు వార్డు సభ్యులు సంతోష్ నాయక్, వినోద్ నాయక్, లలిత భాస్కర్ నాయక్, స్వప్న రాందాస్ నాయక్, బిచ్య నాయక్ తమ వార్డు సభ్యుల పదవులకు రాబోయే రెండు, మూడు రోజులలో రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గ్రామ పంచాయతీలో కార్యదర్శి గుడాల మౌనిక ఉన్నతవరకు గ్రామ పంచాయతీలో కాళ్ళు పెట్టబొమని తేల్చిచెప్పారు. కలెక్టర్ కార్యదర్శి బదిలీ అయ్యేటట్టు ఆదేశాలు జారీ చేస్తానని చెప్పినప్పటికిని ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అగ్రహించిన వార్డు సభ్యులు శుక్రవారం నాడు జరిగిన గ్రామ సభకు గైహాజరు అయ్యారు.



# భూభారతి రీసర్వేపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, నారాయణఖేడ్ :** శంకరంపేట్ మండల పరిధిలోని చింత లక్ష్మాపూర్ (కమలాపూర్) గ్రామంలో 'భూభారతి' భూముల రీసర్వేపై నిర్వహించిన గ్రామసభ మరియు అవగాహన సదస్సులో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీసర్వే ప్రక్రియను పరిశీలించి, రైతులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భూ వివాదాలకు పరిష్కారం ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రీసర్వే చేపట్టిందని, దీనివల్ల ప్రతి గుంట భూమికి స్పష్టమైన హద్దులు, రికార్డులు లభిస్తాయని తెలిపారు. రీసర్వే సమయంలో రైతులు క్షేత్రస్థాయిలో ఉండి తమ భూమికి సంబంధించిన సరిహద్దులను అధికారులకు చూపించాలని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు.


**పారదర్శకత:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సాగుతున్న ఈ సర్వే అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, దీనివల్ల భవిష్యత్తులో భూ తగాదాలకు ఆస్కారం ఉండదని పేర్కొన్నారు.

**అధికారులకు ఆదేశం:**
సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది మరియు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# దేవస్థానం స్థలంలో అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారి పై కేసు నమోదు చెయ్యాలి

**మున్సిపల్ కమిషనర్ కి దేవస్థాన ఈవో కి తెలియకుండా ఏలా కబ్జా చెస్తారు**
**యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ డిమండ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట పట్టణంలోని సింహద్వారం ముందు పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో దేవస్థానం స్థలంలో అక్రమంగా రేకుల షెడ్డు వేసి కబ్జా చేసినటువంటి షెడ్డు ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ మాట్లాడుతూ గుట్ట మీదనేమో గుడిని మింగేటోడు తయారయిండు గుట్ట కిందకు ఏమో దేవస్థాన భూములను కబ్జా చేసి భూములను మింగేటోడు తయారైండు గతంలో కౌన్సిలర్ భర్తగా అప్పుడు అవే కబ్జాలు ఇప్పుడు చైర్మన్ భర్తగా తిరిగి అదే కబ్జాలు మరి ఈ అధికారులకు ఇవి కనిపిస్తలేవా ఇంత దర్జాగా చలివేంద్రం పేరు చెప్పి ఇంత పెద్ద రేకుల షెడ్డు ఎలా వేసిర్రు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా మున్సిపల్ కమిషనర్ కి దేవస్థాన ఈవో కి తెలియకుండా ఎలా వేస్తారు ఒక సామాన్యుడు ఇలాంటి పని చేస్తే కేసు నమోదు చేసే పోలీసులు మరి ఈ వ్యవహారంలో ఎందుకు చూసి చూడకుండా ఉంటున్నారు. మున్సిపల్ కమిషనర్ ఏమో మాకు తెల్వద్ అంటున్నాడు దేవస్థాన ఈఓ మాకు తెల్వదు అంటున్నాడు మేము సమాచారం ఇచ్చేదాక గాని దేవస్థాన అధికారులకు తెలియదా మరి మేము వచ్చినప్పుడు ఇప్పుడు ఏదో హడావిడిగా షెడ్డు నిర్మాణం తొలగించినారు షెడ్డు నిర్మాణం తొలగించడం కాదు కచ్చితంగా ఆ యొక్క చైర్మన్ భర్త మరియు భర్త వారి యొక్క అన్న కుమారులు ఆ ట్రాక్టర్ డ్రైవర్ వీళ్ళ అందరి పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం దేవస్థానం అనుమతి లేకుండా షెడ్ ఎలా వేశారు, మున్సిపల్ కమిషనర్ కి తెల్వకుండా సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎట్లా షెడ్ వేయించిండో ఈ ప్రజలకు తెల్వాలి ఎలాంటి తీర్మానం లేకుండా సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎలా వేయిస్తాడు. మున్సిపల్ అధికారులు వేయించినపుడు భారత్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఏం పని వాళ్ళ ట్రాక్టర్ కి ఏం పని వాళ్ల మీద క్రిమినల్ కేసు నమోదు చెయ్యలేని పక్షంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, మండల పట్టణ మాజీ అధ్యక్షులు భువనగిరి శ్యామ్, మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి జి.నరేష్, సీనియర్ నాయకులు రంగ సత్యం, నల్ల వెంకటరెడ్డి, బోడ సురేష్, లంకలపల్లి శ్రీను, పట్టణ కార్యదర్శులు ఆవుల సత్యం, ఆలేటి కర్ణ, దొమ్మాట ప్రభాకర్, శివరాత్రి బోధ, బుచ్చి బాబు, శ్రీశైలం, గాద వంశీ, కర్రే లక్ష్మయ్య, విజయ్, రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





# బట్టుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

## 201 మందికి వైద్య పరీక్షలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం బట్టుపల్లి గ్రామ పంచాయతీలో ది సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరం జెడ్‌పి హైస్కూల్, బట్టుపల్లి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ శిబిరానికి మొత్తం 201 మంది పిల్లలు, పెద్దలు హాజరై వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు, సంస్థ జి.ఎం (హెచ్.ఆర్ అండ్ ఐ.ఆర్) గిరి మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తాయని తెలిపారు. శిబిరంలో జనరల్ వైద్య నిపుణులు డా. శశిధర్ రెడ్డి, స్త్రీల వైద్య నిపుణులు డా. జ్యోతి, పిల్లల వైద్య నిపుణులు డా. రాజేందర్ పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్ మేనేజర్, గ్రామ సర్పంచ్ రాజేందర్ జాధవ్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు

# తెలంగాణలో వాసవి మాత జయంతి రాష్ట్ర వేడుకగా నిర్వహణ

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, స్టేట్ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి సంవత్సరం "వైశాఖ శుక్ల పక్ష దశమి" నాడు జరిగే శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర అధికారిక వేడుకగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (జిఎడి) నుంచి గురువారం జి.ఓ.ఎం.ఎస్. నెం.67 విడుదలైంది. ఈ సంవత్సరం వాసవి మాత జయంతి ఏప్రిల్ 26న పడుతున్నందున, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అధికారికంగా వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. సంబంధిత ఏర్పాట్లు చేసేందుకు అధికారులను ప్రభుత్వం కోరింది. ఈ కార్యక్రమాల నిర్వహణకు యువజన అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖను నోడల్ శాఖగా నియమించారు. అవసరమైన చర్యలు తీసుకుని, ఖర్చులను తమ శాఖ బడ్జెట్ నుంచే భరించాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన నోట్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. రాష్ట్ర గవర్నర్ ఆదేశాల మేరకు ఈ జి.ఓ.ను ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు విడుదల చేశారు. ఈ ఆదేశాల ప్రతులను అన్ని ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ శాఖ, గవర్నర్ కార్యాలయం తదితర సంబంధిత విభాగాలకు పంపించారు.

# ఘనంగా గవ్వల రాములు ఉద్యోగ విరమణ

## సమాజ సేవలో పాల్గొనాలని వక్తల విన్నపం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన గవ్వల రాములు యాదగిరిగుట్ట మండలం మల్లాపురం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక ఉద్యోగ విరమణ అభినందన సత్కార సభ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిధులు, సంఘ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు, అన్ని పార్టీల నాయకులు, విద్యార్థులు స్నేహితులు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో గవ్వల రాములు చేసిన సేవలు వెలకట్టలేనివని, ఆదర్శవంతంగా వృత్తిని దైవంగా భావించి పనిచేసినట్లు కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం సమాజసేవలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా గవ్వల రాములు దంపతులను పూలమాలలు శాలువలు జ్ఞాపికలు పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముందుగా శ్రీ సరస్వతి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు.



## మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వ సాయం : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అనారోగ్యంతో మరణించిన విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హరిత హామీ ఇచ్చారు. శుక్రవారం సిర్పూర్-యు మండలం బాబ్జిగూడ గ్రామాన్ని సందర్శించి, ఇటీవల మహాగాం బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతూ అనారోగ్యంతో మృతి చెందిన కె.గంగుబాయి తల్లిదండ్రులు జంగుభాయి, సోమ్‌రావులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. విద్యార్థిని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చర్యలు తీసుకుంటామని, నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కుటుంబంలోని ముగ్గురు పిల్లలను చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామస్తులు త్రాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే చేతి పంపు మంజూరు చేశారు.

## నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
విద్యావంతులైన నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి పొందవచ్చని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవితంలో స్థిరపడాలంటే నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, కార్పొరేట్ కంపెనీలు నైపుణ్యం ఉన్న వారికి మంచి జీతాలతో ఉద్యోగాలు కల్పిస్తున్నాయని కలెక్టర్ చెప్పారు.ప్రభుత్వం ద్వారా యువకులకు - ద్విచక్ర వాహన రిపేరింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, హౌస్ వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, కంప్యూటర్, టాలీ, అకౌంటింగ్ శిక్షణ అందిస్తున్నారు. మహిళలకు కుట్టు మిషన్, ఆభరణాల తయారీ, బ్యూటీ పార్లర్, మగ్గం పని, జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ ఇస్తున్నారు. ఈ నైపుణ్యాల ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో స్వయం ఉపాధి పొందవచ్చని కలెక్టర్ వివరించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి పదకొండు మంది అరెస్టు కేసు నమోదు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :**
రాజపేట మల్లన్న గుట్ట దగ్గర పేకాట ఆడుతున్న పదకొండు మంది వ్యక్తులను అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ లింగారెడ్డి శుక్రవారం తెలిపారు. రాజపేట శివారులో గల మల్లన్న గుట్ట పైన గల ఆంజనేయ స్వామి గుడి దగ్గరలో స్థలంలో పేకాట అడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు రాజపేట ఎస్ఐ లింగా రెడ్డి, సిబ్బంది యాదయ్య, మారుతి, ప్రదీప్, మహేష్, నరేందర్, ఘాన్సీరామ్ లు పేకాట స్థావరంపై దాడి చేసి పదకొండు మంది నిందితులు చాకలి వెంకటేష్, బట్టికారి యాదా గౌడ్, మేకల మోహన్, శ్రీరామ్ సంతోష్, పిట్లా ప్రవీణ్, ఎండి రహీమ్, నవ్వులపల్లి రాజు, కీచనగరి ఎల్లయ్య, దండు చంద్రశేఖర్, జూపల్లి సాయిరాం, గౌటె బాస్కర్ తండ్రి నర్సింహులు లను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుండి 62,800/- రూపాయల నగదు, రెండు సెట్ ల పేక ముక్కలు, 9 సెల్ ఫోన్లు లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి అట్టి వ్యక్తులను విచారణ నిమిత్తం స్టేషన్కు తరలించినట్టు తెలిపారు. ఎవరైనా పేకాట, అసాంఘిక, చట్ట వ్యతిరేక చర్యలకి పాల్పడినట్లుఅయితే, చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ లింగారెడ్డి హెచ్చరించారు.

## ఇండ్ల గణన పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జనగణన 2027 లో భాగంగా నిర్వహిస్తున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత స్పష్టం చేశారు. శుక్రవారం నాడు జైనూర్ మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ - ప్రతి ఇంటికి వెళ్లి 32 అంశాలపై సమాచారాన్ని స్పష్టంగా సేకరించాలని, శిక్షకులు చెప్పే విషయాలు నోట్ చేసుకోవాలని, అనుమానాలు నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్వైజర్లు ఈ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తారు. మొత్తం 1,689 ఇండ్ల జాబితా బ్లాక్‌లను గుర్తించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గణన ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.



## వేసవిలో యూరియా కొరత వల్ల సిర్పూర్‌లో రైతులకు తీవ్ర ఇబ్బందులు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటు సిర్పూర్ నియోజకవర్గంలో యూరియా కొరత తీవ్రంగా మారింది. యాప్ ద్వారా బుకింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో రైతులకు సరఫరా అంతరాయం ఏర్పడింది. ఫెర్టిలైజర్ దుకాణాల్లో యూరియా ధరలు అధికారిక ధరల కంటే రెండింతలకు పైగా పెరగడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసింది.వరి, మొక్కజొన్న పంటల ఎదుగుదలకు కీలకమైన యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న లిక్విడ్ నానో యూరియా ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతుల్లో అసంతృప్తి పెరుగుతోంది. కొంతమంది రైతులు పంటను వదిలేసుకునే పరిస్థితికి చేరుకుంటున్నారు.వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించిన రైతులకు యాప్‌లో సాంకేతిక సమస్యల వల్ల సరఫరా ఆలస్యమవుతోందని సమాచారం ఇచ్చారు. అయితే స్థల స్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడం, బ్లాక్ మార్కెట్ నియంత్రణలో లోపాలు సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.నిపుణుల ప్రకారం, యూరియా సరఫరాలో లోపాలు కొనసాగితే దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉంది. రైతులు తగిన సమయానికి ఎరువులు వాడకపోతే పంటల వృద్ధి దెబ్బతింటుంది. దీంతో ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉంది.రైతులు యూరియా కొరతను వెంటనే పరిష్కరించాలని, నియంత్రిత ధరలకే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వ్యవసాయ శాఖ తక్షణ చర్యలు తీసుకుని సరఫరా వ్యవస్థను సరిచేయడం, దుకాణాల్లో ధరల నియంత్రణను కట్టుదిట్టం చేయాలి.

## స్వచ్ఛత, పరిశుభ్రత సామూహిక ప్రతిజ్ఞ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం కొత్తజాల గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ లావణ్య ధర్మేందర్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. స్వచ్ఛత, పరిశుభ్రత గురించి గ్రామస్తులకు వివరించి, సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ మమత, ఉప సర్పంచ్ ఠాకూర్ ధన్ రాజ్ సింగ్, వార్డ్ సభ్యులు కాకాల్ల భాగ్య ఐలయ్య, మొగిలి చంద్రయ్య, కాయితి వందన వెంకట్ రెడ్డి, చెప్యాల రామయ్య, అంగన్వాడి టీచర్ కొత్త ఇంద్ర, ఆశా వర్కర్ లత గ్రామస్తులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధిపై సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ విద్యార్థులకు కీలక సూచనలు

**విద్యార్థులకు లక్ష్య నిర్దేశం, పోటీ ప్రపంచంలో నైపుణ్యాల ప్రాముఖ్యతపై విశ్లేషణ**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. భవిష్యత్ విజయానికి నైపుణ్యాభివృద్ధి అత్యవసరమని ఆయన నొక్కి చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరుగుతున్న సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకోవాలని, ఆ దిశగా క్రమశిక్షణతో కృషి చేస్తే విజయం సులభమవుతుందని తెలిపారు.నేటి పోటీ ప్రపంచంలో కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం సరిపోదని, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం వంటివి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విజయం అనేది నిరంతర శ్రమ, పట్టుదల, క్రమశిక్షణల ఫలితమని, వైఫల్యాలను ఎదుర్కొని పాఠాలుగా స్వీకరించి ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. సామాజిక నేపథ్యాన్ని అడ్డంకిగా కాకుండా, అవకాశంగా మలుచుకుని ఎదగాలని ఆయన ప్రోత్సహించారు.

## చింతకుంట గ్రామపంచాయతీలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. సర్పంచ్ ఆజ్మీర ఛత్రు నాయక్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. గ్రామ స్వరాజ్యానికి పునాది అయిన పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్య విలువలు బలపడితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామసభలో ప్రభుత్వ పథకాల అమలు, శుభ్రత, మౌలిక వసతులు, తాగునీరు, విద్య తదితర అంశాలపై చర్చించి ప్రజల అభిప్రాయాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శాలిని, ఉప సర్పంచ్ మోహన్, వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు సుగుణ



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
ఆసిఫాబాద్ పట్టణం 5వ వార్డులో ఇందిరమ్మ గృహ పథకం కింద నిర్మించిన నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరై గృహ యజమానితో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని నూతన వస్త్రాలు అందించారు. పేదల జీవితాల్లో స్థిరత్వానికి సొంత ఇల్లు కీలకమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల గృహ కలను నిజం చేస్తోందని సుగుణక్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గృహ నిర్మాణ రంగంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనుమండ్ల స్వప్నరాణి-సాయి, డీసీసీ ఉపాధ్యక్షులు తారీక్ బిన్ అహ్మద్, కట్కర్ భీమ్‌రావు, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. రామచంద్ర నాయక్



**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 24, మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పర్యటించారు. సత్య తండాలో సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మీగడ చిన్న రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సానుభూతి వ్యక్తం చేశారు. ఉయ్యాలవాడ గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు సౌకర్యవంతంగా తమ పంటను విక్రయించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు తాళ్లూరి హనుమ, గ్రామ సర్పంచ్ బానోత్ శ్యాంబాబు, ఉప సర్పంచ్ పెద్దిని నరసింహారావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామారావు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ మద్దతు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ డిపోలో జరుగుతున్న సమ్మెకు మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, కొయ్యల ఏమాజి, ఎఫ్సిఐ బోర్డు సభ్యులు పులగం తిరుపతి తదితరులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి డిపో ఎదుట నిరసన తెలిపారు. నిరసన సందర్భంగా పోలీసులు, కార్మికుల మధ్య వాగ్వివాదం జరిగింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే కార్మికుడు శంకర్ గౌడ్ ఆత్మహత్య చేసుకున్నారని ఏమాజి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం, 50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక సంఘాలు రద్దు చేసి హక్కులు కాలరాసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలని హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన పోరాటానికి బీజేపీ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఇంటర్ ఫలితాల్లో మైనారిటీ గురుకుల విద్యార్థుల ఘనవిజయం

## జిల్లా కలెక్టర్ ప్రశంసలు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల (టి ఎం ఆర్ ఇ ఐ ఎస్), కాగజ్‌నగర్ బాలురు-1 విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఘనవిజయం సాధించారు. విద్యార్థులు సాధించిన ఈ అద్భుత ఫలితాల పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ, వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి (డి ఎం డబ్ల్యూ ఓ) అబ్దుల్ నదీమ్ ఖుద్దుసీ , రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ (ఆర్ ఎల్ సి) షగుఫ్తా ఫిర్దౌస్ పర్యవేక్షణలో విద్యార్థులకు అందుతున్న నాణ్యమైన బోధన వల్లే ఇటువంటి ఫలితాలు సాధ్యమయ్యాయని కొనియాడారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, ఉత్తమ ఫలితాల కోసం కృషి చేసిన కళాశాల ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ ను మరియు అధ్యాపక బృందాన్ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ప్రభుత్వ గురుకులాల్లో లభిస్తున్న అత్యాధునిక వసతులను, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ రోమి ప్రతిభ మాట్లాడుతూ, ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో తమ కళాశాల విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.

# సేవే ధర్మం - మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

## డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎన్ నర్సింగ్ గౌడ్

**రామచంద్రపురం, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24:** రామచంద్రపురం 268వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మరియు అరుణ సేవా సమితి స్థాపకులు ఎన్ నర్సింగ్ గౌడ్ మరోసారి తమ సేవా మనసును చాటుకున్నారు. ఏప్రిల్ 15 సాయంత్రం, అశోక్ నగర్‌కు చెందిన దుర్గ మరియు ఆమె తల్లి లింగంపల్లి నుండి ఇంటికి వస్తుండగా, పిస్తా హౌస్ సమీపంలో ఆటో దిగిన వెంటనే మరో ఆటో వేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. దుర్గ కి తీవ్ర గాయాలు కాగా, ఆమె తల్లికి ముఖం మరియు చేతులకు గాయాలు అయ్యాయి. స్థానికుల సహాయంతో వారు పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత ఒపీ సమయం ముగిసిందని మరుసటి రోజు రావాలని సూచించారు. అయితే దుర్గ ఎడమ కాలు తీవ్రంగా వాపు రావడం ప్రారంభమైంది. వీరు నీరు పేద కుటుంబం మరియు ఇంట్లో పురుషులు లేకపోవడంతో, వారు 4 రోజుల పాటు తీవ్ర నొప్పితో ఇంట్లోనే బాధపడుతూ ఉన్నారు. ఏప్రిల్ 19న కుటుంబ స్నేహితురాలు రత్న వారి ఇంటికి వెళ్లి పరిస్థితిని గమనించి, వెంటనే నర్సింగ్ గౌడ్ కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన నర్సింగ్ గౌడ్ , వారి ఇంటికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, తక్షణమే శ్రేష్ఠ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యవసర చికిత్సకు ఏర్పాట్లు చేశారు. వెంటనే వాహనం ఏర్పాటు చేసి ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు డా. అర్వింద్, డా. శ్రవణ్ పరీక్షించి ఎక్స్‌రేలు తీసిన తర్వాత, దుర్గ ఎడమ కాలి మూడు వేళ్లు మరియు నడుము భాగం విరిగినట్లు గుర్తించి, అత్యవసర శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. ఈ సందర్భంలో నర్సింగ్ గౌడ్ "వారికి అవసరమైన అన్ని చికిత్సలు చేయండి, మొత్తం ఖర్చు నేనే భరిస్తాను" అని ముందుకు వచ్చారు. ఏప్రిల్ 20 ఉదయం 7:30 గంటలకు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. మొత్తం ఆసుపత్రి ఖర్చు రూ. 1,08,962/- ను ఎన్ నర్సింగ్ గౌడ్ స్వయంగా భరించారు. సమాజ సేవే లక్ష్యంగా స్థాపించిన అరుణ సేవా సమితి, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ నిజమైన సేవాస్ఫూర్తిని చాటుతోంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శం.




# రైతులకు అండగా ప్రభుత్వం... గ్రామాల వారీగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 24, మహబూబాబాద్ ప్రతినిధి:** డోర్నకల్ మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు మేలు చేసే చర్యగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ శుక్రవారం ప్రారంభించారు. అమ్మపాలెం, ఉయ్యాలవాడ, వెన్నారం, తోడేళ్లగూడెం, ములకలపల్లి, పెరుమండ్ల సంకీస గ్రామాల్లో ఏర్పాటైన ఈ కేంద్రాలు రైతులకు పంట విక్రయంలో సౌలభ్యం కలిగించనున్నాయి. కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, రైతుల కష్టానికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని మధ్యవర్తులు దోచుకోకుండా ఐకేపీ మరియు సహకార సంఘాల ద్వారా నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు కనీస మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతులు ధైర్యంగా తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. సమయానికి చెల్లింపులు జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు సుమీర్ చంద్ జైన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కొపిల రాణి, శ్యాం బాబు, జక్కుల కౌసల్య, కళ్యాణి మహేష్, డీఎస్ కళావతి జగదీష్, మధు, డాక్టర్ చందవత్ రమేష్ నాయక్, సంపూర్ణ, శీలం శీను, హరికృష్ణ, కేశబోయిన కోటిలింగం, సొసైటీ సీఈవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# కొత్తగూడెం నియోజకవర్గానికి 22 ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరు

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కేంద్రాలు సత్వరమే ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** కొత్తగూడెం నియోజకవర్గానికి రికార్డు స్థాయిలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరయ్యాయని, ఇది నియోజకవర్గ రైతాంగానికి ఎంతో శుభపరిణామమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల మంజూరుపై అయన హర్షం వ్యక్తం చేస్తూ.. గత ప్రభుత్వాల హయాంలో మండలానికి కేవలం ఒకటి, రెండు కేంద్రాలు మాత్రమే ఉండేవని, కానీ తమ ప్రత్యేక కృషితో ఈసారి ఏకంగా 22 కేంద్రాలను మంజూరు చేయించడం జరిగిందని, సుజాతనగర్ మండలానికి 4 కేంద్రాలు, చుంచుపల్లి మండలానికి 4 కేంద్రాలు, లక్ష్మీదేవిపల్లి మండలానికి 5 కేంద్రాలు, పాల్వంచ మండలానికి 9 కేంద్రాలు ఏర్పాటు కానున్నాయని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, పంటను సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లే అవసరం లేకుండా గ్రామాల సమీపంలోనే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా రైతులకు రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా, దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధర నేరుగా వారి ఖాతాల్లోనే జమ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో కేంద్రాలు రావడం వల్ల ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, ఎక్కడా జాప్యం జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధికి, రైతుల మేలుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.




# డోర్నకల్ ప్రజలకు మెరుగైన వైద్యం కోసం దవాఖాన విస్తరణకు డిమాండ్

## ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, వినతి పత్రం

హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 24, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: డోర్నకల్ మండల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, శుక్రవారం డోర్నకల్ నియోజకవర్గం బిజెపి పార్టీ యువ నాయకులు దారవత్ నరేష్ నాయక్, ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్, మాట్లాడుతూ.. డోర్నకల్ ప్రాంతం అభివృద్ధిలో వెనుకబడిందని, ముఖ్యంగా వైద్య రంగంలో సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నరేష్ నాయక్ అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం డోర్నకల్ ప్రభుత్వ ఆసుపత్రి పరిమిత వసతులతో కొనసాగుతుండగా, దీనిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని బీజేపీ నాయకులు కోరారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్య సిబ్బంది అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా డోర్నకల్ అభివృద్ధికి సంబంధించి గణనీయమైన పనులు జరగలేదని విమర్శించారు. అందువల్ల డోర్నకల్ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తక్షణమే అభివృద్ధి చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ని కోరుతూ ఈ వినతి పత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లఖన్ వ్యాస్ మండల జీఎస్ హనుమంతు సీనియర్ నాయకులు బాసాని నాగేశ్వరరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐటిసి పేపర్ బోర్డ్స్ వద్ద ఉధృతమైన ఐ.ఎన్.టి.యు.సి మిత్రపక్షాల మహా నిరసన

ఎండను సైతం లెక్క చేయక నిర్విరామంగా 24 గంటల పాటు ధర్నా

పరిశ్రమ చరిత్రలో మొదటిసారి 24 గంటల పాటు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు ధర్నా

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** బూర్గంపహాడ్ మండల పరిధిలోగల సారపాక గ్రామంలో ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డ్స్ యూనిట్ కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకై ఐఎన్టియుసి మిత్రపక్షాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. 13వ వేతన ఒప్పందం ముగిసి 24 రోజులు గడుస్తున్నా, యాజమాన్యం నుండి సరైన స్పందన లేకపోవడంతో కార్మిక లోకం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో, ఏప్రిల్ 24వ తేదీ (శుక్రవారం) ఉదయం 8:00 గంటల నుండి ఐటీసీ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ముందు ( అడ్మిన్ బ్లాక్ ), 24 గంటల పాటు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులు ప్రదర్శిస్తూ భారీ నినాదాలతో నిరసన కార్యక్రమాన్ని ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు. యారం పిచ్చి రెడ్డి మాట్లాడుతూ... కార్మికుల కష్టార్జితంతో లాభాలు గడిస్తున్న యాజమాన్యం, వారి కనీస అవసరాలను గుర్తించకపోవడం శోచనీయం. మా డిమాండ్లు నెరవేరే వరకు ఈ పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. ఈ ఏప్రిల్ నెల లో కొత్త వేతనంతో కూడిన జీతాలు ఇవ్వవలసి ఉండగా ఇప్పటివరకు యాజమాన్యం అటు గుర్తింపు సంఘం ఎటువంటిది స్పష్టత ఇవ్వకపోవడంతో కార్మిక లోకం అయోమయంలో ఉందన్నారు కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. మ్యాన్ పవర్ తగ్గించి పని భారాన్ని పెంచాలనే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘానికి కూడా హెచ్చరిస్తున్నాం వేతన ఒప్పందంపై ఎన్నో ఆశలతో ఉన్న కార్మికులను ఇంకా మోసగించకండి. గతంలో అపోజిషన్గా ఉండి ప్యాకేజ్ సాధనకై గొంతెత్తి అరిసిన సందర్భాలను గుర్తు చేసుకోండి! అర్ధనగ్న ప్రదర్శనలతో ఒక్క మాన్ పవర్ కూడా తీయకూడదన్న కార్మికుల ఆవేదన అర్థం చేసుకోండి! నూతన కోటర్స్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయండి! రిటైర్డ్, వైద్యం, విద్య, బదిలీ కార్మికుల పర్మనెంట్, శ్రీరామనవమికి పేయిడ్ హాలిడే, జాబ్ క్యాలెండర్, డిపార్ట్మెంట్ గ్రేడ్లకై వేచి ఉన్న, తపిస్తున్న కార్మికులను। దృష్టిలో పెట్టుకొని 22,000/- తగ్గకుండా వేతన ఒప్పందం పూర్తి చేయండి. అలాగే పరిశ్రమ 50 సం॥రాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రతి కార్మికునికి పది గ్రాముల గోల్డ్ కాయిన్ బహుమతిగా ఇప్పించండి. మీకు ప్రతికూల పరిస్థితులు ఉంటే రండి కార్మికుల్లో కలవండి కార్మికులను న్యాయం చేసే భాగంలో మాతో కలవండి మీకు పూర్తి సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల ఆఫీస్ బేరర్స్ నాయకులు కార్యకర్తలు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి తో డోర్నకల్ పట్టణంలో నిరసన

ప్రభుత్వం పై మండిపడిన యువజన గౌడ సంఘం అధ్యక్షుడు కాడెం ప్రశాంత్

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 24, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి ఘటనపై డోర్నకల్ పట్టణంలో నిరసనలు ఉధృతమయ్యాయి. పట్టణంలోని ముత్యాలమ్మ సెంటర్ వద్ద గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. డోర్నకల్ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు కాడెం ప్రశాంత్,మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే శంకర్ గౌడ్ తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఆరోపించారు. నర్సంపేట బస్టాండ్ వద్ద పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసి ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ ఘటనను "ప్రభుత్వ హత్య"గా అభివర్ణిస్తూ బాధ్యత వహించాలన్నారు. యువజన సంఘం అధ్యక్షుడు కాడెం ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. శంకర్ గౌడ్ మరణం కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదేవిధంగా, మృతుడి కుటుంబానికి రూ. 2 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వెన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బోస్ వెంకన్న గౌడ్, గండి సీతారాం, దేవేందర్, పోన్నం సైదులు, మంద వెంకన్న, కాడెం రామూర్తి, బత్తిని ఉపేందర్, సతీష్ తండ, శివ, బందం రవి గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# భక్తుల రద్దీతో కళకళలాడిన రాంసింగ్ బాబా బ్రహ్మోత్సవాలు

**హైదరాబాద్ పల్స్, ఏప్రిల్ 24, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్ల లింభ్యతండ గ్రామ పంచాయతీ పరిధిలోని నిర్వహించిన శ్రీ రాజమాత సమేత శ్రీశ్రీశ్రీ రాంసింగ్ బాబా వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి. ముగింపు రోజు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ పరిసరాలు జనసందోహంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా భక్తులు, గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాల నిర్వహణను ప్రశంసిస్తూ భక్తుల విశ్వాసం గొప్పదని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగిన ఈ ఉత్సవాల్లో కళ్యాణోత్సవం, భోగ్ బండారో పూజలు, పారువేట, కందూరి వంటి పలు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. పరిసర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకువచ్చారు. వేసవి తీవ్రత ఉన్నప్పటికీ భక్తులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. సమగ్ర ఏర్పాట్లతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి గుగులోత్ మాన్సింగ్ బాపూజీ, లచ్చు బాపూజీ, గ్రామ సర్పంచ్ బాదావత్ ధ్వలి బద్దు నాయక్, ఉప సర్పంచ్ బానోత్ లక్ష్మీ గోవిందా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలకు నిదర్శనం కోర్టు స్టే...

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ అన్నారు. శుక్రవారం రాజపేట విలేకర్ల సమవేశంలో మాట్లాడారు. రేవంత్ ప్రభుత్వ కుట్రలు భగ్నం అయ్యి హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు గట్టి చెంపపెట్టు అన్నారు. ఘోష్ కమిషన్ నివేదిక పై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఈ రాజకీయ కక్షసాధింపు చర్యకు ఎదురు దెబ్బ తగిలిందన్నారు. ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్రగోకుల జశ్వంత్, రఘునాథపురం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, కాకల్ల ఉపేందర్, మర్ల నాగరాజు, చెరుకు కనకయ్య, పంబ కర్ణాకర్, బోంగోని ఉపలయ్య, నాగిర్తి గోపి, యమ్మ భాస్కర్, పాండవుల భిక్షపతి, అశోక రెడ్డి లు ఉన్నారు.

# గుండు రాజును పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, స్టేట్ బ్యూరో :** రాజపేటకు చెందిన హబ్సిగూడ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు రాజు తల్లి గుండు అనసూయ మృతి చెందగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం గుండు రాజును పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంది శ్రవణ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు విజయ్, పేట మురళి ముదిరాజ్, వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్, అజ్జిజ్,మలు నాయక్, వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబ వివాహానికి అండగా నిలిచిన జీఎంర్ ఫౌండేషన్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్ద మండలం మేఘ తాండలో రాథోడ్ విట్టల్ నాయక్ కుమారుడు రాథోడ్ అశోక్ వివాహానికి జీఎంర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం అందజేయబడింది. ఈ సహాయం జీఎంర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ యస్ పార్టీ నాయకులు గుణ్టపు మచ్చేందర్ ఆదేశాల మేరకు అందించబడింది. పేద కుటుంబాల పట్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, వివాహం వంటి ముఖ్య సందర్భాల్లో సహాయం అందించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో మేఘ తాండ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు పర్లాల్, నారాయణఖేడ్ మున్సిపల్ 4వ వార్డు బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు తుకారాం, మోహన్ నాయక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ కూలీలకు మూడు నెలలుగా వేతనాలు లేవు.. కార్మిక సంఘం ఆగ్రహం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కాగజ్‌నగర్ మండలం వంజరి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలుగా పని చేస్తున్నప్పటికీ వేతనాలు చెల్లించడం లేదని, గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో అడవిలో పనులు చేయించి ప్రయాణ ఖర్చులు ఇవ్వడం లేదని తెలిపారు. ఐరిస్/ఆధార్ ఆధారిత హాజరు సరిగా నమోదు కాకపోవడంతో కూలీలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, పనిముట్లు కూడా సరిగా అందించడం లేదని విమర్శించారు. గడ్డపార, పార, గంప, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు అందించాలని, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి కనీసం 200 రోజుల పని కల్పించాలని, ప్రతి కుటుంబంలో ఒకరికి జాబ్‌కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా భరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బకాయి ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని అధికారులను డిమాండ్ చేశారు.

# ఇరాన్‌కు ప్రయాణాలు వద్దు : భారత్ హెచ్చరిక




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న తాజా ఉద్రిక్తతల దృష్ట్యా, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ, టెహ్రాన్‌లోని భారత ఎంబసీ మరోసారి కీలక ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. ఇరాన్‌లో మారుతున్న పరిస్థితులు, భద్రతా కారణాల దృష్ట్యా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. భారతీయులెవరూ ప్రస్తుతం ఇరాన్‌కు ప్రయాణం చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. విమాన మార్గం ద్వారా గానీ, భూమార్గం ద్వారా గానీ ఇరాన్ వెళ్లడం సురక్షితం కాదని ఎమ్ఇఎ పేర్కొంది. ఇప్పటికే ఇరాన్‌లో ఉన్న భారతీయ విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారులు, ఇతర పౌరులు వీలైనంత త్వరగా ఆ దేశాన్ని విడిచి రావాలని ప్రభుత్వం సూచించింది. ఇరాన్ నుంచి బయటకు వచ్చే క్రమంలో కేవలం భారత ఎంబసీ సూచించిన సురక్షిత మార్గాలను మాత్రమే అనుసరించాలని హెచ్చరించింది. అక్కడ ఉన్న భారతీయులందరూ వెంటనే భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరిపి, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరింది. ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులు లేదా వారి కుటుంబ సభ్యులు ఏవైనా సందేహాల కోసం కింద పేర్కొన్న నంబర్లను సంప్రదించవచ్చు: 098 912 810 9115. 098 912 810 9102. 098 912 810 9109. 098 993 217 9359.

# అవాంఛిత గర్భాన్ని కొనసాగించాలని బలవంతం చేయలేం.. సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, సెంట్రల్ డెస్క్:** గర్భం దాల్చిన మహిళల వ్యక్తిగత స్వేచ్ఛపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అద్భుతమైన తీర్పును వెలువరించింది. పుట్టబోయే బిడ్డను దత్తత ఇవ్వవచ్చు కదా అనే నెపంతో, ఇష్టం లేని గర్భాన్ని మోయాలని ఏ మహిళను బలవంతం చేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అదేవిధంగా కేసు విచారణ సందర్భంగా పుట్టబోయే బిడ్డ హక్కుల కంటే గర్భం దాల్చిన మహిళ హక్కులే అత్యంత ముఖ్యమని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం పేర్కొంది. అవాంఛిత గర్భాన్ని బలవంతంగా కొనసాగించమని చెప్పడం మహిళల సంక్షేమాన్ని పక్కన పెట్టడమే అవుతుందని కోర్టు అభిప్రాయపడింది.

**దత్తత సాకును తిరస్కరించిన కోర్టు..**

బాధితురాలు బిడ్డను పెంచడం ఇష్టం లేకపోతే దత్తత ఇవ్వవచ్చు కదా అని చెప్పడం సులభమని, కానీ అది ఒక మహిళపై గర్భాన్ని రుద్దడానికి సరైన కారణం కాదని సుప్రీం కోర్టు తెలిపింది. ఓ మైనర్ తన ఇష్టానికి విరుద్ధంగా గర్భాన్ని మోయాల్సి రావడం ఆమెకు తీవ్రమైన మానసిక, శారీరక వేదనను మిగిలిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకవేళ కోర్టులు ఇలాంటి సందర్భాల్లో అనుమతి నిరాకరిస్తే, మహిళలు ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ అక్రమ అబార్షన్ కేంద్రాలను ఆశ్రయించే ప్రమాదం ఉందని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇది మహిళల గౌరవప్రదంగా జీవించే హక్కుకు ఆర్టికల్ -21 ప్రకారం విఘాతం కలిగిస్తుందని తెలిపింది. కాగా, ఈ కేసులో ఏడు నెలల గర్భంతో ఉన్న ఒక 15 ఏళ్ల బాలికకు గర్భస్రావం చేసుకునేందుకు కోర్టు



అనుమతినిచ్చింది. చట్టపరమైన గడువు దాటినప్పటికీ, బాధితురాలి వయస్సు, ఆమె మానసిక స్థితి, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాజ్యాంగబద్ధమైన అధికారాలను ఉపయోగించి సుప్రీం ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది.

# నేను సరైన వ్యక్తిని.. ఇన్నాళ్లు తప్పుడు పార్టీలో కొనసాగా: రాఘవ్ చద్దా సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, సెంట్రల్ డెస్క్ :** దేశ రాజధాని రాజకీయాల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ లో నంబర్-2గా భావించే రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా ఆ పార్టీకి గుడ్ బై చెప్పి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు మరో ఆరుగురు రాజ్యసభ ఎంపీలు కూడా బీజేపీలో చేరడంతో ఆప్ పార్లమెంటరీ పార్టీ దాదాపుగా ఖాళీ అయింది. దీంతో రాజ్యసభలో ఆప్‌కు ఉన్న 10 మంది ఎంపీల్లో 7 మంది (2/3 వంతు) బీజేపీలో చేరారు. దీంతో ఫిరాయింపుల నిరోధక చట్టం నుంచి రక్షణ పొందేలా వారు తమ బృందాన్ని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్‌కు లేఖ సమర్పించారు.

**బీజేపీలో చేరిన ప్రముఖులు..**

1. రాఘవ్ చద్దా, 2. స్వాతి మాలివాల్, 3. హర్భజన్ సింగ్,
4. సందీప్ పాఠక్, 5. అశోక్ మిట్టల్, 6. రాజిందర్ గుప్తా,
7. విక్రమ్ సాహ్నీ.

నేను సరైన వ్యక్తిని.. తప్పుడు పార్టీలో ఉన్నాను

బీజేపీలో చేరిన అనంతరం రాఘవ్ చద్దా విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను 15 ఏళ్ల నా యవ్వనాన్ని, రక్తాన్ని ధారపోసి ఆప్‌ను నిర్మించాను. కానీ ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలను వదిలేసి, కేవలం అవినీతి పరుల చేతుల్లోకి వెళ్లిపోయింది. దేశ ప్రయోజనాల కంటే సొంత ప్రయోజనాలకే అక్కడ పెద్దపీట వేస్తున్నారు. ఇన్నాళ్లు నేను సరైన వ్యక్తిని అయి ఉండి, తప్పుడు పార్టీలో ఉన్నానని అర్థమైంది," అని ఆయన పేర్కొన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి ఆప్ తొలగించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచే ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరిగింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో, పార్టీకి వెన్నెముకగా ఉన్న రాఘవ్ చద్దా,




స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్ వంటి వారు దూరం కావడం అరవింద్ కేజ్రీవాల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, ఆప్ ఈ పరిణామాలపై మండిపడింది. రాఘవ్ చద్దాను పార్టీ అన్ని విధాలా ఆదరించిందని, కానీ ఆయన బీజేపీ అడుగులకు మడుగులు వత్తుతున్నారని ఆప్ నేతలు విమర్శించారు.

# సంపద సృష్టిస్తున్న కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్న మోడీ ప్రభుత్వం

**ఉపాధి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి కార్మికులను ఆదుకోవాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ఉపాధి హామీ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టికర్తలగా వ్యవహరిస్తున్నారని అలాంటి సంపద సృష్టికర్తలను ఉపాధి నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశంలో మౌలిక వసతులను కల్పించి కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కార్మికుల సమస్యలను తెసులుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కార్మికులు కేవలం పనులు చేయడం లేదని మౌలిక సదుపాయాల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ ద్వారా చెరువుల్లో పూడికతీత, గట్ల నిర్మాణము, మట్టి పనులు, రహదారుల నిర్మాణము, కాలువల నిర్మాణము మరియు మొక్కలు నాటడం వంటి పనుల ద్వారా ఉపాధి కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత ఆస్తులను పెంచుతున్నారని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధి హామీ కార్మికులను పనుల నుండి దూరం చేయడానికి మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి విబి - జి రాంజీ చట్టం తెచ్చారని విమర్శించారు. ఇప్పటికైనా పాత చట్టాన్ని కొనసాగించి, ఈ- కేవైసీని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో కార్మికులు ఎర్రటి ఎండకు ఎండుతూ తాగడానికి నీళ్లు లేక, ప్రమాదం జరిగితే మెడికల్ కిట్టు లేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పని ప్రదేశం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని, ప్రమాదంలో చనిపోతే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడితే కోలుకునే వరకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. వీటి సాధన కోసం మే 4 న కూరెళ్ళ గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సదస్సులో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేముల భిక్షం, మండల కన్వీనర్ తుమ్మలగూడెం యాదయ్య, గ్రామ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్, గ్రామ నాయకులు మరిపల్లి మల్లయ్య, బండ బీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుధా గాని యాదమ్మ, కార్మికులు నాగమణి, రమణ, నిర్మల, లక్ష్మీనరసమ్మ, మల్లమ్మ, ముత్తమ్మ, సోమమ్మ, సప్నా, బుచ్చమ్మ, పూలమ్మ, పద్మ, కవిత, మాధవి, మంగమ్మ, ఉపేంద్ర, చంద్రమ్మ, సుజాత, సిద్ధమ, లచ్చమ్మ, నరసమ్మ, పూలమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు సంఘీభావం తేలిపిన జిల్లా బిజెపి నాయకులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్ట డిపోలో ధర్నా చేస్తున్న టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకి సంఘీభావం తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ, టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, 41 రోజుల నోటీసు ఇచ్చినప్పటికీ సమస్యను పట్టించుకోలేదని, కేసీఆర్, గత ప్రభుత్వం (బిఆర్ఎస్) లాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆర్టీసీ కార్మికులను చిన్నచూపు చూస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని అన్నారు, కార్మికుల డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని, కార్మికులతో కలిసి నిరసనలకు దిగుతామని హెచ్చరించారు, టీజీఎస్ఆర్టీసీ సమ్మెలో భాగంగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన కోల శంకర్ గౌడ్ ఫోటో కి పూల మాల వేసి శ్రద్ధాంజలి గటించారు, అతని కుటుంబానికి 5 కోట్ల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, తుమ్మల మురళీధర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కదూరి అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిలు కమిటీకారి కృష్ణ, తడిసిన మల్ల రెడ్డి, జిల్లా కోశాధికారి సోమా నర్సయ్య, జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహా రావు, జిల్లాబ్జిం కౌన్సిల్ మెంబర్ చంద్ర మౌళి , నరేష్, అశోక్, సత్యం, శ్యామ్, లెంకల పల్లి శ్రీను జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాలా కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఉదయ్ కుమార్, నరేందర్ రెడ్డి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై ఉపా చట్టం ప్రయోగిస్తున్న రేవంత్ సర్కార్

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణ**




**హైదరాబాద్ పల్స్, న్యూస్, 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** జర్నలిస్టులపై, సోషల్ మీడియా ఆక్టివిస్టులపై ఉపా చట్టం ప్రయోగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే దాన్ని ఆపాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి ప్రభుత్వ హత్యేనని, సమ్మెను అణిచివేయాలని ప్రభుత్వం కుట్ర చేసిందని ఆరోపించారు. తాండూరు ఇన్స్పెక్టర్ జారీ చేసిన నోటీస్ ప్రభుత్వ ఆదేశాలతోనే వచ్చిందని, శంకర్ గౌడ్ అంత్యక్రియలకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. తెలంగాణలో పాపులర్ అయిన 'తెలుగు స్క్రైబ్' సోషల్ మీడియా హ్యాండిల్‌పై తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు కౌంటర్ ఇంటెలిజెన్స్ పేరిట ట్విట్టర్‌కు ఫిర్యాదు చేసి, ఉపా చట్టం కింద కేసు పెట్టడం ప్రమాదకరమని హెచ్చరించారు. కాళేశ్వరం అవినీతి, గాంధీ ఆసుపత్రిలో శిశు మరణాలు వంటి వాస్తవాలను ప్రజలకు చెప్పడం తీవ్రవాదం ఎలా అవుతుందని ప్రశ్నించారు.జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవ్, దిలీప్, నల్లబాలు వంటి వారిపై అక్రమ కేసులు పెట్టారని, సోషల్ మీడియా ఆక్టివిస్టులపై కేసులు పెట్టేముందు సుప్రీం కోర్టు నిర్దేశించిన ఎనిమిది మార్గదర్శకాలు పాటించాలని, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆ గైడ్‌లైన్లను తెలంగాణ ప్రభుత్వం పాటించడం లేదని విమర్శించారు.రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసులను, ప్రభుత్వ సంస్థలను వాడుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని హెచ్చరించారు.

# శ్రీ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటించడం హర్షనీయం

**ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు రమేష్ గుప్త**




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేసిన ఆర్యవైశ్య సంఘ సభ్యులు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు రమేష్ గుప్తా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం అర్శించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఆర్యవైశ్య సమాజంలో ఉన్న నిరుపేదలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దిడిగం అంజయ్య, మిరియాల ఉమామహేశ్వర్, వంగపల్లి నరేందర్, దిడిగం సంతోష్, కస్తూరి అంజయ్య, నంగునూరు కృష్ణమూర్తి, కాశెట్టి శ్రవణ్ కుమార్, దిడిగం వీరయ్య, కస్తూరి వెంకటేష్, నాగ బండి శాంత, రాజయ్య, బలరాం,ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మండలికి షీటీం అవగాహన కార్యక్రమం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మహిళా మండల సమైక్య గ్రూప్ సభ్యులకు జిల్లా పోలీస్ షీటీం సభ్యులు స్వప్న, రజనీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి సెలవుల సమయంలో పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లలు మొబైల్ ఫోన్లు ఎలా వినియోగిస్తున్నారో గమనిస్తూ వారి ఆసక్తులు, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. మైనర్లకు బైకులు ఇవ్వడం చట్టపరంగా నేరమని హెచ్చరించారు. పిల్లల భద్రత కోసం అమలులో ఉన్న ప్రొటెక్షన్ చట్టాలపై అవగాహన కల్పించారు.



## అద్దిరిపోయే "పచ్చి మిర్చీ ముద్ద పప్పు"

# టేస్ట్ నెక్స్ట్ లెవల్!



తెలుగువారు ముద్ద పప్పును ఎంత ఇష్టంగా తింటారో తెలిసిందే. చాలా ఇళ్లలో తప్పకుండా ఒక పూట కచ్చితంగా పప్పు వంటకం ఉంటుంది. అయితే సాధారణంగా అందరూ చేసుకునేవి టమాటా పప్పు, ఆకుకూర పప్పు వగైరా ఉంటాయి. కానీ, వాటికి బదులుగా ఓ సూపర్ రెసిపీని మీకోసం తీసుకొచ్చాం. అదే "పచ్చిమిర్చి ముద్దపప్పు".ఇది సూపర్ టేస్టీగా ఉంటుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే, పచ్చిమిర్చిని నేరుగా పప్పులో వేసి ఉడికించకుండా, మంట మీద కాల్చి ఆ ఘుమఘుమలను పప్పులో యాడ్ చేస్తారు. పూర్వకాలంలో ఇలా చేసేవారు. మిర్చిని కాల్చి, తర్వాత రోకలితో దంచి చేసే ఈ వంటకాన్ని ప్రిపేర్ చేసేవారు. ఇప్పుడు మనం కూడా మన మోడ్రన్ కిచెన్?లో అదే ఫ్లేవర్?తో ప్రిపేర్ చేయెుచ్చు. వెన్నపూస, నెయ్యి కలయికతో, కాల్చిన మిర్చి ఇచ్చే స్మోకీ ఫ్లేవర్ అమృతప్రాయంగా ఉంటుందంటే నమ్మాల్సిందే. ఒక్కసారి ప్రిపేర్ చేసుకున్నారంటే, తప్పకుండా మళ్లీ మళ్లీ ఇదే పచ్చి మిర్చి పప్పును టేస్ట్ చేస్తారు! మరి, దీన్ని ఎలా తయారు చేయాలి? ఇందుకోసం కావాల్సిన పదార్థాలేంటి? అన్నది ఇప్పుడు చూద్దాం.

కావలసిన పదార్థాలు :

కంది పప్పు - 1 కప్పు
పచ్చిమిర్చి - 8 నుండి 10
వెన్నపూస - 1 పెద్ద చెంచా
వెల్లుల్లి - 6 రెబ్బలు
జీలకర్ర - 1 స్పూన్
చింతపండు - చిన్న నిమ్మకాయ సైజు
నెయ్యి - 2 స్పూన్లు
ఆవాలు - అర స్పూన్
జీలకర్ర - అర స్పూన్
ఎండుమిర్చి - ఐదారు
కరివేపాకు - రెండు రెమ్మలు
పసుపు - అరస్పూన్
ఉప్పు - తగినంత

తయారీ విధానం :

కందిపప్పును శుభ్రంగా కడిగి, చిటికెడు పసుపు వేసి కుక్కర్‌లో మూడు విజిల్స్ వచ్చే వరకు మెత్తగా ఉడికించుకోవాలి. పప్పు ఉడికిన తర్వాత నీళ్లు వంపేసి మెత్తగా మెదుపుకోవాలి.పచ్చిమిర్చికి చిన్న గాట్లు పెట్టి, స్టౌ మీద జాలీ పెట్టి అన్ని వైపులా మంట తగిలేలా కాల్చాలి. పచ్చిమిర్చి పైన తోలు కాస్త నల్లగా అయ్యే వరకు కాల్చితేనే ఆ ప్రత్యేకమైన రుచి వస్తుంది.కాల్చిన మిర్చిని, వెల్లుల్లి, జీలకర్ర, ఉప్పు మరియు నానబెట్టిన చింతపండుతో కలిపి రోట్లో లేదా మిక్సీలో కచ్చాపచ్చాగా దంచుకోవాలి.మెదిపిన ముద్దపప్పులో వెన్నపూస వేసి బాగా కలపాలి. వెన్న పప్పు వేడికి కరిగి పప్పుకు మంచి కమ్మదనాన్ని ఇస్తుంది.బాండీలో నెయ్యి వేసి వేడెక్కిన తర్వాత ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు వేయాలి. అందులోనే మనం సిద్ధం చేసిన పచ్చిమిర్చి పేస్టును వేసి వేయించాలి.ఇప్పుడు మెదుపుకున్న పప్పును కూడా వేసి, రుచి చూసి అవసరమైతే మరికొంత ఉప్పు వేసి ఒక ఉడుకు రానిచ్చి దించేయాలి.చివరగా సర్వింగ్ బౌల్‌లోకి తీసుకుని పైన మరికొంత నెయ్యి వేసి వేడివేడి అన్నంతో వడ్డిస్తే ఈ వంటకం "అద్దిరిపోతుంది"పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఇష్టంగా ఆరగిస్తారు. మీరు సరికొత్త రుచిని ఆస్వాదిస్తారు. తప్పకుండా ఓ సారి ట్రై చేయండి.

## సేమియాతో పాయసం కాదు - ఇలా "పాన్‌కేక్స్" చేసుకోండి!



**తయారీ విధానం:**

మిక్సింగ్ బౌల్‌లోకి వేయించిన సేమియా వేసి అది మునిగేంతవరకు బాగా మరిగే నీటిని పోసి ఓ 5 నిమిషాల పాటు నానబెట్టాలి. వేయించిన సేమియా లేకపోతే నార్మల్ సేమియాను ఓ రెండు నిమిషాలు దోరగా ఫ్రై చేసి అయినా మిక్స్‌చేసుకోవచ్చు.ఈలోపు ఉల్లిపాయ, కొత్తిమీర, పచ్చిమిర్చి, అల్లం ముక్కను సన్నగా కట్ చేసుకోవాలి. అదే విధంగా క్యారెట్‌పై ఉండే పొట్టు తీసేసి సన్నగా తురుముకోవాలి.సేమియా నానినాక నీటిని వంపేసి జల్లి గిన్నెలో వేసి ఓ రెండు నిమిషాలు అలానే వదిలేయాలి.ఆ తర్వాత సేమియాను మిక్సింగ్ బౌల్‌లోకి తీసుకోవాలి. ఆపై అందులోకి ఉల్లిపాయ, క్యారెట్ తురుము, పచ్చిమిర్చి, అల్లం, ఉప్పు, మిరియాల పొడి, జీలకర్ర, ఇంగువ, బొంబాయి రవ్వ, బియ్యప్పిండి, కరివేపాకు, కొత్తిమీర తరుగు వేసి ఓసారి అంతా కలిసేలా మిక్స్ చేసుకోవాలి.అనంతరం కొద్దికొద్దిగా వాటర్ పోసుకుంటూ పాన్ కేక్‌కు సరిపడే కన్సిస్టెన్సీ వచ్చేలా మిక్స్ చేసుకుని మూత పెట్టి 10 నిమిషాల పాటు అలానే వదిలేయాలి.ఆ తర్వాత చూస్తే రవ్వ నీటిని పీల్చుకుని కాస్త గట్టిపడుతుంది. ఈ స్టేజ్‌లో మరో అర కప్పు నీళ్లు పోసి కలిపి పిండిని రెడీ చేసుకోవాలి.స్టవ్ ఆన్ చేసి పాన్ కేక్స్ వేయించేందుకు సరిపడే పాన్ పెట్టి అర టీస్పూన్ నెయ్యి వేసుకోవాలి.నెయ్యి కరిగినాక పిండిని వేసుకుని లైట్‌గా స్ప్రెడ్ చేసుకోవాలి. ఆ తర్వాత మంటను మీడియం ఫ్లేమ్‌లో పెట్టి మూత పెట్టి కాల్చుకోవాలి.పాన్ కేక్ ఓవైపు కాలినాక కాస్త నెయ్యి అప్లై చేసి రెండో వైపు తిరగేసి మరికాసేపు ఫ్రై చేసుకోవాలి.ఇలా రెండు వైపులా చక్కగా కాల్చుకున్నాక తీసి ప్లేట్‌లోకి వేసుకోవాలి. ఇలా పిండి మొత్తాన్ని కావాల్సినన్నీ పాన్?కేక్స్?గా చేసుకుంటే సరి. ఎంతో టేస్టీగా ఉండే సేమియా పాన్‌కేక్స్ రెడీ. నచ్చితే మీరూ ట్రై చేయండి.

## బీసీ బంధువులారా.. మేల్కొందాం! మన అస్తిత్వాన్ని,

# హక్కులను శాస్త్రీయంగా సాధించుకుందాం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 24, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ సామాజిక ముఖచిత్రంలో సగానికి పైగా ఉన్న బీసీల భవిష్యత్తు ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉంది. ఇటీవల ప్రభుత్వం వెల్లడించిన సామాజిక, ఆర్థిక గణాంకాలు మన కళ్ళు తెరిపించాయి. అయితే, ఈ గణాంకాల్లో దొర్లిన తప్పులు, అసంబద్ధమైన లెక్కలు మనకు రావలసిన వాటాను దూరం చేసే ప్రమాదం పొంచి ఉంది. అందుకే, మనమంతా ఏకతాటిపైకి వచ్చి "కులగణన రీ-సర్వే" కోసం గళం విప్పాల్సిన సమయం ఆసన్నమైంది. దేశవ్యాప్తంగా సగటున ప్రతి జనాభా లెక్కల్లో 13% పెరుగుదల కనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పదేళ్లకు 13 నుంచి 15% జనాభా పెరుగుతుంది. కానీ విచిత్రంగా తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కుల గణన లెక్కల్లో మాత్రం బీసీ జనాభా తగ్గింది. మరోపక్క అదర్ క్యాస్ట్ జనాభా పెరిగింది. ఇప్పటివరకు అధికారికంగా ఏ కులం జనాభా ఎంత ఉందనేది ప్రభుత్వం ప్రకటించకపోయినా... అనధికారికంగా కొంత సమాచారం మాత్రం బయటకు వచ్చింది. ఆ సమాచారం ఆధారంగా రాష్ట్రంలో మున్నూరు కాపు సంఖ్య చాలా మేరకు తగినట్లుగా కనిపిస్తుంది. 2014లో సకుటుంబ సర్వే ఫలితాల్లో మొదటగా ముదిరాజ్, రెండవ స్థానంలో మున్నూరు కాపు, మూడో స్థానంలో గౌడ, నాలుగవ స్థానంలో యాదవ సామాజిక వర్గాలున్నాయి. కానీ ఇప్పుడు మాత్రం మున్నూరు కాపు సామాజిక వర్గం 4వ స్థానంలో ఉందనేది అనధికార సమాచారం. ఇందువల్లనే మొత్తం బీసీలు తగ్గిపోయారని కొంతమంది నేతలు చెప్తున్నారు.

**ఎందుకు రీ-సర్వే కావాలి?**

ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 134 బీసీ కులాలు ఉన్నాయి. కానీ క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు, ప్రభుత్వ కాగితాల్లో ఉన్న అంకెలకు పొంతన లేదు. ?తప్పుడు లెక్కల ముప్పు: గణాంకాల సేకరణలో జరిగిన పొరపాట్ల వల్ల అనేక కులాల జనాభా తక్కువగా చూపింపబడింది. ఇది భవిష్యత్తులో మన రిజర్వేషన్లపై, బడ్జెట్ కేటాయింపులపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

**అస్తిత్వ లోపం**

విశ్వకర్మల వంటి సామాజిక వర్గాలను ఐదు వృత్తుల పేరిట విడదీసి లెక్కించడం వల్ల వారి సమిష్టి బలం నీరుగారిపోతోంది. అలాగే చిన్న కులాల (ఉదాహరణకు గంజికూటి వారు) ఉనికి కనుమరుగయ్యే ప్రమాదం ఉంది సోషల్ మీడియా అజ్ఞానం: గణాంక శాస్త్రం తెలియకుండా, కేవలం భావోద్వేగాలతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం వల్ల మన ఉద్యమం నవ్వులపాలవుతోంది. మనకు కావాల్సింది కేకలు కాదు, పక్కాగా ఉన్న లెక్కలు.

మన డిమాండ్లు - మన కార్యాచరణ వచ్చే మే నెలలో జరగబోయే జనగణనలో మన సత్తా చాటాలి అంటే ఈ క్రింది అంశాలపై మనం పట్టుబట్టాలి

**శాస్త్రీయమైన రీ-సర్వే**

గతంలో జరిగిన లోపాలను సరిదిద్ది, ప్రతి ఇంటిని పకడ్బందీగా సర్వే చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

**నామకరణంలో స్పష్టత**

గొల్ల-కురుమలు 'యాదవ'గా, ఐదు వృత్తుల వారు 'విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ'గా - ఇలా ఎవరి అస్తిత్వానికి భంగం కలగకుండా ఒకే గొడుగు కింద నమోదు చేసుకునే వెసులుబాటు ఉండాలి.

**కుల సంఘాల బాధ్యత**

ప్రతి కుల సంఘం తమ గ్రామంలో, పట్టణంలో ఉన్న తమ కులస్తుల వివరాలను ఒక 'ప్రైవేట్ సామాజిక - ఆర్థిక డేటాబేస్'గా తయారు చేసుకోవాలి. ఇది ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మనకు ఒక ఆయుధంలా పనిచేస్తుంది. పిలుపు బీసీ మేధావులారా, విద్యావంతులారా, కుల సంఘాల నాయకులారా! వ్యక్తిగత స్వార్థాలను, కులాల మధ్య చిన్నపాటి విభేదాలను పక్కన పెడదాం. 134 కులాలు విడివిడిగా ఉంటే గడ్డిపోచలే, కానీ కలిస్తేనే అది బలమైన 'బీసీ' తాడు అవుతుంది. ప్రభుత్వం ప్రకటించిన అసంపూర్ణ లెక్కలను తిరస్కరిద్దాం. పారదర్శకమైన, శాస్త్రీయమైన కులగణన రీ-సర్వే కోసం డిమాండ్ చేద్దాం. మన లెక్క తేలాలి.. మన వాటా దక్కాలి! "మనం ఎంతో మందిమో.. అంత వాటా దక్కే వరకు విశ్రమించొద్దు."



డాక్టర్ . పర్వతం వెంకటేశ్వర్

# నోరూరించే "మటన్ టమాటా రస"





మటన్ కర్రీ అనగానే తాలింపు వేసేయడం, అందులో మటన్, మసాలాలు వేసి ఉడికించేయడం. ఇదంతా రొటీన్ ప్రాసెస్. ఒకే టేస్ట్ ఉంటుంది. ఇందులో స్పెషాలిటీ ఏమీ ఉండదు. అందుకే సాధారణంగా చేసుకునే మటన్ కర్రీలు, గ్రేవీలకు బదులుగా మీకోసం 'మటన్ టమాటా రస' రెసిపీని తీసుకొచ్చాం. ఇది చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.ఇందులో టమాటాలను, ఉల్లిపాయలను నేరుగా మంటపై కాల్చి వాడటం వల్ల వంటకానికి ఒక రకమైన స్మోకీ ఫ్లేవర్ వస్తుంది. నువ్వులు, సుగంధ ద్రవ్యాల కలయికతో తయారైన తాజా మసాలా ఈ రసానికి అద్భుతమైన టేస్ట్, ఇంకా చిక్కదనాం అందిస్తుంది. ముక్క మెత్తగా ఉడికి, పుల్లపుల్లగా, కారంగా ఉండే ఈ వంటకం అన్నంలోకి అమృతప్రాయంగా ఉంటుంది. మరి, దీన్ని ఎలా తయారు చేయాలి? ఇందులోకి కావాల్సిన పదార్థాలేంటి? అన్నది ఇప్పుడు చూద్దాం.

కావాల్సిన పదార్థాలు :

మటన్
టమాటాలు
ఉల్లిగడ్డలు
పసుపు
జీలకర్ర పొడి
ధనియాల పొడి
కారం
అల్లం పేస్టు



పసుపు
కొత్తిమీర
పుదీనా
పచ్చిమిర్చీ
బ్రౌన్ ఆనియన్స్
బండ పువ్వు
జాజికాయ
అనాసపువ్వు
షాజీరా
దాల్చిన చెక్క
జాపత్రి
బిర్యానీ ఆకు
నువ్వులు

ముందుగా టమాటాలను, ఉల్లిపాయలను నేరుగా పొయ్యి మీద పెట్టి కాల్చుకోవాలి.పైన పొట్టు రెండు మూడు లేయర్లు కాలిపోయి నల్లగా మారేంత వరకు కాల్చుకోండి.ఆ తర్వాత పైన ఉన్న తొక్కను తొలగించి పక్కన పెట్టుకోవాలి.ఇప్పుడు అడుగు మందంగా ఉన్న ఒక గిన్నెను పొయ్యి మీద పెట్టి ఆయిల్ వేసుకోవాలి.నూనె వేడెక్కిన తర్వాత బిర్యానీ ఆకు, అల్లం వెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయే వరకు వేయించాలి.తర్వాత క్లీన్ చేసిన మటన్ ముక్కలు, తగినంత ఉప్పు వేసి కలిపి, మూత పెట్టాలి. మటన్ నుండి వచ్చే నీటితోనే ముక్క కాస్త ఉడకనివ్వాలి.ఇప్పుడు మిక్సీ జార్ తీసుకుని అందులో షాజీరా, దాల్చిన చెక్క, లవంగాలు, అనాస పువ్వు, యాలకులు, జాపత్రి, నువ్వులు, బండపువ్వు, జాజికాయ వేయాలి. అలాగే కారం, పసుపు, జీలకర్ర పొడి, ధనియాల పొడి వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి.పొడి అయ్యాక, అందులోనే ముందుగా కాల్చుకున్న టమాటాలు, ఉల్లిపాయలు, సగం బ్రౌన్ ఆనియన్స్ వేసి ఫైన్ పేస్టులా చేసుకోవాలి.ఇప్పుడు మటన్ ముక్కలు పచ్చివాసన పోయి కాస్త వేగిన తర్వాత, అందులో పుదీనా, కొత్తిమీరతోపాటు గ్రైండ్ చేసుకున్న మసాలా పేస్టు వేసి చక్కగా మిక్స్ చేసుకోవాలి.ఇప్పుడు మిక్సీ జార్ కు అంటుకున్న పేస్టు కోసం అందులో కొన్ని నీళ్లు పోసి, ఆ నీటిని కూడా కర్రీలో పోయాలితర్వాత మూత పెట్టి చిన్న మంట మీద 25 నుంచి 30 నిమిషాల సేపు మటన్ మెత్తగా అయ్యే దాకా ఉడికించాలి.మటన్ ఆల్‌మోస్ట్ ఉడికిన చివరగా టమాటా ప్యూరీ వేసుకోవాలి. దీనివల్ల వంటకానికి మంచి రంగు, టమాటాలోని పులుపు తగిలి రుచి రెట్టింపు అవుతుంది.ప్యూరీ వేసిన తర్వాత మరో 10 నిమిషాలపాటు తక్కువ మంటపై ఉడికించి దించేయాలి.అంతే, అద్దిరిపోయే "మటన్ టమాటా రస" రెసిపీ సిద్ధమైపోతుంది. నచ్చితే తప్పకుండా ట్రై చేయండి.పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా లాగిస్తారు.



చిట్కాలు :

ఈ రెసిపీలో నువ్వులు వేయడం వల్ల గ్రేవీకి మంచి చిక్కదనం వస్తుంది.మటన్ ముక్కలు వెన్నలా ఉడకాలి అంటే వీలైనంత వరకు చిన్న మంట మీదనే వండండి.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.